నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 23 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 23, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12




# కల్యాణం కమనీయం

- వేదమంత్రాలతో పులకించిన లింబాద్రి గుట్ట
- భారీగా తరలివచ్చిన భక్తులు

-వివరాలు 12 లో..

# కాంగ్రెస్ కండకావరం..

బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ సహా కార్యకర్తలపై దాడి



బీఆర్ఎస్ శ్రేణులపైకి వస్తున్న కాంగ్రెస్ నేత రాంగోపాల్‌రెడ్డిని అడ్డుకుంటున్న ఏసీపీ కిరణ్‌కుమార్

- చేతులు కలిపిన కాంగ్రెస్, బీజేపీ నేతలు
- కుట్ర ప్రకారమే అరాచకానికి తెగబడిన రెండు పార్టీలు
- జైతాపూర్, సాటాపూర్ గేట్ వద్ద రణరంగం
- బీఆర్ఎస్ నేతలను ఇష్టమొచ్చినట్లు కొట్టిన వైనం
- పోలీసుల లాఠీచార్జితో పరిస్థితి అదుపులోకి..
- ఓడిపోతామని తెలిసే భౌతిక దాడులన్న షకీల్

వివరాలు 12 లో

**కాంగ్రెస్** పార్టీ బరితెగించింది. కత్తిపోట్లు, దాడులతో హింసాత్మక రాజకీయాలకు తెరలేపింది. మొన్న ఎల్లారెడ్డిలో ఏకంగా హస్తం పార్టీ గ్రామ అధ్యక్షుడే ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలపై కత్తితో దాడికి దిగాడు. ఇది మరువక ముందే తాజాగా బోధన్‌లో ఏకంగా ఎమ్మెల్యే షకీల్‌తో పాటు అనుచరులపైనా కాంగ్రెస్ నేతలు దాడికి తెగబడ్డారు. వారికి బీజేపీ కార్యకర్తలు తోడవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు గాయపడ్డారు. పోలీసులు వచ్చి లాఠీచార్జి చేయడంతో ఉద్రిక్తత చల్లారింది. పోలీసులు రాకపోతే తనను ఖతం చేసేవారని షకీల్ ఆందోళన వ్యక్తం చేశారు.

– బోధన్, నవంబర్ 22



10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలన్న కాంగ్రెస్

- మూడు గంటల కరెంట్ చాలని ఉచిత సలహాలు
- పొరపాటున కాంగ్రెస్ వస్తే బతుకులు ఆగమే
- భయాందోళనలో అన్నదాతలు
- ఓట్లతోనే బుద్ధిచెప్పాలని నిర్ణయం
- హస్తం వద్దు.. రైతు నేస్తం కేసీఆర్ ముద్దు అని నినదిస్తున్న రైతాంగం

- లోపలి పేజీల్లో..

# రైతుల్లో టెన్షన్

**సమైక్య పాలనలో** సర్వం నష్టపోయిన రైతులు ఇప్పుడు హాయిగా బతుకుతున్నారు. స్వరాష్ట్రంలో దర్జాగా పంటలు పండిస్తున్నారు. పుష్కల నీళ్లు, నిరంతర విద్యుత్‌తో సాగులో స్వయం సమృద్ధి సాధిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో వ్యవసాయం బాగుపడింది. ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో అన్నదాతలకు రంది లేకుండా పోయింది. అయితే, విద్యుత్, ధరణి వంటి వాటిపై కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. 24 గంటల కరెంట్ వృథా అని, మూడు గంటలే చాలని హస్తం నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అన్నదాతలను కలవరపెడుతున్నాయి. పైగా ఇప్పుడున్న మోటర్ల స్థానంలో 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహా ఇస్తుండడంతో రైతులు అయోమయంలో పడ్డారు. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చీకటి రోజులు మళ్లీ వస్తాయని ఆందోళనకు గురవుతున్నారు. అందుకే ఎన్నికల్లో ఆగమాగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు. హస్తం వద్దు.. రైతు నేస్తం కేసీఆర్ ముద్దు అని రైతులంతా నినదిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఉద్యమ నాయకుడికే తమ మద్దతు అని బహిరంగంగానే చెబుతున్నారు. దళారుల రాజ్యం తెచ్చేందుకు ధరణిని ఎత్తేస్తామంటున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు

–నమస్తే తెలంగాణ యంత్రాంగం




నిజామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# అల్లర్లు సృష్టించడమే కాంగ్రెస్ నైజం

- బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై దాడి గర్హనీయం
- బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నందునే పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలపై దాడులు
- అభద్రతా భావంలో సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్ బెదిరింపులకు భయపడేది లేదు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

12